
# కుసుమ జయభేరి



తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక

సంపుటి-11 | సంచిక-1 | సెప్టెంబర్-2025 | ఎడిటర్ - డాక్టర్ రాధా కుసుమ









## సాహితీ లోకంలో అతిరథమహారథులు

విశ్వనాథ సత్యనారాయణ గారు,
కాళోజీ నారాయణరావు గారు,
జాషువా గారు,
బోయి భీమన్న గార్లకు

## పుట్టిన రోజు శుభాకాంక్షలు

Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com

www.kusumajayabheri.org

# కవితలు

## అతగాడిని గుండెల్లో ఉంచండి!

కవి: తలగాపు ధనుంజయ రావు

పాతాళంలోకి జారుకుంటున్న అణగారిన
దేహాలను శిఖరంపై నిలబెట్టాడు!



బాంచన్ దొరా అంటూ బిక్కుబిక్కుమని
ఉన్న గొంతుకులనుండి ప్రశ్నల తూటాలను
కురిపించాడు!

కులంకంపు కొడుతుందని ఊరవతల
విసిరిపారివేయబడ్డ మొక్కలను చేర్చి
బృందావనంగా మార్చాడు!

సనాతనభావ చక్రాలకింద నలిగిపోయి
నెత్తురోడుతున్న
చెమటచుక్కలని బ్రహ్మరథం పట్టించాడు!

మేం గొప్పవాళ్లమని మానవత్వాన్నే అటకెక్కించిన
బడాబాబుల దుశ్చర్యలను ఆటకట్టించి హక్కులకై వేట నేర్పించాడు!

ఈ నల్లని దేహాలను నుసిమేస్తున్న చేతులను నరికే
ఆయుధమైన అక్షరాలను అందించాడు వాటితోనే
అందలమెక్కమన్నాడు!

చెల్లాచెదురై పడిఉన్న నియమాల పుటలను సమీకరించి మూలగ్రంథమై
నిలిచాడు,బహుజనుల మదిని గెలిచాడు!

ఇప్పుడు పాలించాలన్నా ప్రజాస్వామ్యమై
ప్రవహించాలన్నా బతుకుపోరులో నిలవాలన్నా
జీవితాన నిలదొక్కుకోవాలన్నా అతగాడిని
నిలపాల్సింది విగ్రహంగా కాదు గుండెల్లో



గుండెల్లో వాడల్లో కాదు జీవనాడుల్లో!!!

# శ్వాస మీద ధ్యాస

కవి: డాక్టర్ రవీంద్రబాబు అరవా
హైదరాబాద్

యోగాతో లభిస్తుంది మానసిక ప్రశాంతత
ఉషోదయ కాలమున సూర్యునికి అభిముఖంగా కూర్చొని
ఇంద్రియాలను అదుపులో పెట్టుకుని
శ్వాస మీద ధ్యాసను నిలిపితే తన్మయత్వం



దేహానికి విటమిన్ డి పుష్కలంగా లభ్యం
తయారవుతాయి ఎముకలు దృఢం
యోగాతో పరిఢవిల్లుతుంది ఆత్మవిశ్వాసం
అంతరంగంలో కలుగుతుంది అలౌకిక ఆనందం

అనేక మానసిక రుగ్మతలను ఒత్తిడిలను చేస్తుంది దూరం
కలుగుతుంది భావోద్వేగాల నియంత్రణం
మనసుకు తెలియని మానసిక ఉత్తేజం
యోగా మనసుకి సాంత్వన చేకూర్చే ఔషధం

జీవనశైలిలో చక్కని మార్పులు చోటుచేసుకుని మెరుగుపడుతుంది ఆరోగ్యం
వీటితోపాటు తెలుసుకోవాలి సత్వ రజో తమో గుణాల
పరిజ్ఞానం తమో నుండి సత్వం వైపు సాగాలి మన
ప్రయాణం అప్పుడే అవుతుంది మన జీవితం
పరిపూర్ణం సిద్ధిస్తుంది ఊహకందని ఫలితం
మానసిక పరివర్తనతో అవుతుంది జీవితం
ధన్యం.



# సుభాషితాలు

కవి: అంకాల సోమయ్య
దేవరుప్పుల, జనగాం

బాల్యాన్ని
కట్టుబానిసత్వాన ముంచొద్దు
పసితనం అపురూప జ్ఞాపకం

అహంకారులకు ఎప్పటికీ గెలుపు దక్కదు
అణకువ ఆత్మీయతగలవారికి
ఎప్పటికీ ఓటమన్నదుండదు

ప్రేమ వాగుడు కాయ కాదు
ద్వేషం వదరుబోతు
దానికి నోరు అదుపులో ఉండదు

బస్సంటే అదినడిచే బ్రతుకుకథల
పుస్తకం గమ్యం రాగానే
కథాస్రవంతికి విరామం

మంచి స్నేహాన్ని వదలొద్దు
అది హృదయ పూర్వకమైనది
మన వాళ్ళంతా దూరమైనానేనున్నాననే
అభయహస్తమది

కాలచక్రం గిర్రున తిరిగింది
ఎదురుపడ్డస్నేహితుల కళ్ళముందు
మెదిలాయి బయోస్కోపై గత స్మృతులు

ఎందుకు నిరాశ
రేపు ఉదయిస్తాడుగా?
సూర్యుడు





సహనం మనిషికిది ఆభరణం
నిరాశ నిస్పృహలకు
కూడా స్వాగతం పలకాలి కదా!?

కాలమంటేనే తీపి చేదు జ్ఞాపకాల
సమాహారం కాలాన్ని తిట్టిపోయకు
కాలాన్ని వాడిచూడు
అది వేడుకవుతుంది వృథా చేస్తే
వేదనౌతుంది

మౌనం అది మనసుభాష
మౌనం స్వీయ అధ్యయనం
మౌనం నిశితపరిశీలనాస్త్రం
మౌనం భవిద్దర్శనం నిజమైన
బాంధవ్యాలకు
హృదయపూర్వక వందనం



# సంకల్ప బలం

కవి: కేశరాజు వేంకట ప్రభాకర్ రావు,
పాతర్లపాడు,ఖమ్మం

విజయం సాధించి వియత్తలంలో
విందులు వినోదాలు చేయాలనే ఆశలతో,
సందడి చేసే మనసు కలిగిన మనుషులలో
పందెం కట్టి ప్రాణం పోయినా లెక్క చేయని తెగువతో !!

ఎవరు ఉంటారో వారు!
లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగేసమయంలో
కక్ష్యను వీడక సర్వేంద్రియాలను సమాయత్తం చేస్తూ
లక్షణమైన ఎత్తుగడలతో సుశిక్షితులైన సిపాయిల్లా
రక్షణ సూత్రాల సాయంతో తక్షణం స్పందిస్తూ!!

కుతూహలం ఇసుమంతైనా తగ్గని విజిగీష
సతతం విజయం సాధించాలనే తపనను రగిల్చి
పతాకస్థాయికి పరుగులు పెట్టే పగటును పెంచుతూ,
క్రితం స్మ్రతులను,పురోగమనంలో శృతి చేసి!!

అడుగడుగునా ఎదురయ్యే ప్రతి సవాలును
తడబడకుండా తటాలున ఎదిరించే ధైర్యం శక్తి
కడవరకు కలిగిస్తుంటే పొడిగొట్టుకు పోదా!? అపజయం!!
సడి చేసుకుంటూ ఘనవిజయం నడుచు కుంటూ వచ్చి
దడి కట్టదా ధరిత్రి చుట్టూ ధవళ వర్ణ కీర్తి కిరణాలతో!!

సంకల్పం పూని సమున్నత ఆశయంతో
సమయస్ఫూర్తిని ప్రదర్శించి
సంఘర్షించిన చాలు సంకోచం లేకుండా చిరునవ్వుతో
సందర్శిస్తుంది విజయీభవ అంటూ విజయలక్ష్మి!!



# సంస్కృతి

రచన: తాతపూడి సోమశేఖర శర్మ
యానాం

సాహిత్యం శిల్పం నృత్య సంగీతమే సంస్కృతి.
కట్టు బొట్టు పలకరింపు ఆదరణయే సంస్కృతి.



సాగిపోయే నది వంటిది గొప్పదైన సంస్కృతి.
ప్రవాహం ప్రదేశం వీటి సమాహారమే సంస్కృతి.
ఆచార వ్యవహార జన జీవన సమ్మేళనం.
ఉన్నతశిఖర ఆశయాల విలువలు ఈ సంగమం
మన సంస్కృతి.. మన భారతీయ సంస్కృతి.
మన సంస్కృతి... మన హిందూసంస్కృతి.



సహనంలోనైనా.. ప్రహసనంలోనైనా
జరిగినవిషయాలను లోలోపలదాచుకుని
క్రొత్తవిషయాలను కలుపుకుంటు చేర్చుకుంటూ,
నిరంతరం సాగిపోయే ప్రవాహమీసంస్కృతి.
మన సంస్కృతి... మన భారతీయ సంస్కృతి.
మన సంస్కృతి.. మన హిందూ సంస్కృతి.

ఒకతరం ఇంకొకతరానికి అందించేసందేశమే. మారుతున్నకాలంలో
భిన్నరుచుల సమహారమే  మనదేశం మనగ్రామం మనభాషే సంస్కృతి.
మనఇల్లు,కుటుంబంనేర్పే ఆచారమే సంస్కృతి.
మన సంస్కృతి.. మన భారతీయసంస్కృతి
మన సంస్కృతి.. మన హిందూ సంస్కృతి.

# నడుంబిగించు

కవి: వేము విజయ్ కుమార్,
మనుబోలు నెల్లూరు జిల్లా

మొక్క దాతగా ప్రతీక..
మనిషి దోచుకోవడం లో మాతృక...
మొక్క ప్రకృతికి మాత..
మాత సంరక్షణలో ఎదుగుతూ..
నిలువునా నరుకుతూ..
ధాత్రి కి చేటు తెచ్చుతూ ..
ప్రకృతిని కాంక్రీట్ జంగిల్ గా మార్చుతున్నా..
మౌనంగా అన్ని ఇస్తూ...
సర్వ జీవులను రక్షిస్తూ...
నువ్వు నా వాడవు, నా దానవు, నా వర్గం,
నా మతం, నా కులం..
అని ఎన్నడూ బేధ భావం చూపనిది ప్రకృతి మాత..
బిచ్చగాడి కైనా ఆశ్రయమిస్తుంది..
పురుగులునైనా ప్రాకనిస్తుంది..
నేనే జ్ఞానవంతుడునని విర్రవీగుతున్న ...
ఓ మాతృక నీ జ్ఞానం ఏ పాటిది?...
మొక్క విసురుల ముందు మౌనరోదనే..
ప్రకృతి ఎంత హాయిగా ఉంటే...
అంత చల్లదనం, సురక్షితం...
నాటడానికి నడుం బిగించు..
పెంచడానికి పరుగందుకో..
సంరక్షించడానికి సన్నద్ధంకా...






EDITORIAL BOARD

**Editor-in-Chief:**
Dr. (Mrs.) Radha Kusuma

**Co-Editors**
Dr. Mantri Pragada Markandeyulu, Litt.D.,
Dr. B. Rama Devi, MA, B Ed.,
Dr. Bhavani Krishnamurthy
Shri A Rammurthy Raju

**Advisior**
Dr. Tarapatla Satyaarayanna, Ph.D
Ms. Mamatha Ummadi Singh, MA (Hindi)
Dr Jeldhi Vidhyadhar IRS
Shri Badesab Pinjari
Shri K. Murali Mohan Raju

**Legal Advisor**
Shri Manuvada Bhanoji Rao High Court Advocate, Hyderabad & Amaravathi.

అక్టోబర్ నెల నుండి వాణిజ్య ప్రకటనలు తీసుకోబడును

# కుసుమ జయభేరి



తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక

## KUSUMA JAYABHERI E-MAGAZINE

Monthly Telugu Language.

Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com
www.kusumajayabheri.org